శివయ్య దర్శనానికి కాలినడకన

• పాదయాత్రగా శ్రీశైలం తరలుతున్న మహారాష్ట్ర, కర్ణాటకభ క్తులు • పిల్లలు, పెద్దలంతా ముందుకు సాగుతున్నవై నం

గట్టు, మార్చి 31: శ్రీశైలంలో శివయ్యను దర్శించుకునేందుకు భక్తులు పాదయాత్రగా బయలుదేరుతున్నారు. మండు టెండలను సైతం లెక్కచేయకుండా బృందాలుగా శివనామ స్మరణ చేస్తూ ముందుకు సాగుతున్నారు. చిన్నపిల్లలు, పెద్ద వారు, ముసలివాళ్లు కూడా ఈ బృందాల్లో ఉన్నారు. అక్కడ క్కడ సేద తీరుతూ, వెంట తెచ్చుకున్న ఆహార పదార్థాలను తిని ఆకలితీర్చుకుంటున్నారు. పలుచోట్ల అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేయడం వీరికి ఉపశమనం కలిగిస్తోంది. ఈ క్రమంలోనే మండల కేంద్రం గట్టు శివనామ స్మరణతో మార్మోగుతోంది. ఉగాది పర్వదినాన శ్రీశైలంలో జరిగే రథోత్సవాన్ని తిలకించడానికి మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల భక్తులు పాదయాత్రగా గట్టు మీదుగా తరలుతున్నారు. కర్ణాటకలోని బీజాపూర్ జిల్లా సిందగీ తాలూకా భక్తులు, ఇంజనీర్ల, ఉద్యోగుల బృందం సభ్యులు, భక్తులు రమేశ్ హుగార్, ముత్తు, పరశు, నారాయణ్‌కర్, గురుపాటిల్, పరశురామ్, లింగు, శివానంద్ తదితరులు స్థానిక వీరభద్రస్వామి ఆలయం వద్ద పెద్దఎత్తున అన్నదాన శిబిరం ఏర్పాటు చేశారు. అక్కడే వైద్యశిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. వైద్యులు అనిల్ కుమార్ హుగార్ భక్తులకు వైద్యసేవలతో పాటు మందులు ఉచితంగా అందజేస్తున్నారు. భక్తులు శాంతాబాయి, సంగమ్మ, బోరమ్మ, హారతి, కస్తూరి తదితరులు వంటలు చేసి, భక్తులకు వడ్డించి తమ భక్తిని చాటుకుంటున్నారు.

కాలినడకన కన్నడిగుల పాదయాత్ర

అయిజ, మార్చి 31: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో నిర్వహించనున్న ఉత్సవాలకు కర్ణాటక భక్తులు కాలినడక వెళ్తున్నారు. ఉగాది నాటికి శ్రీశైలానికి చేరుకుని అక్కడ ప్రత్యేక పూజల అనంతరం తమ రాష్ట్రానికి చేరుకోనున్నారు. కర్నూల్ రహదారి పొడవునా శ్రీశైలానికి పాదయాత్రతో వెళ్తున్న భక్తులు కనిపిస్తున్నారు. పాదయాత్ర చేస్తున్న కన్నడ భక్తులకు దాతలు అన్నదానం, మంచినీరు, మజ్జిగ పాకెట్లు, మందులు అందజేస్తున్నారు.

పాదయాత్రికులకు పండ్లు పంపిణీ

వడ్డేపల్లి, మార్చి 31: మండలంలోని జూలేకల్‌కు చెందిన కరణం సీతారామారావు, రూపశ్రీ దంపతులు జూలేకల్ స్టేజీలోని ప్రధాన రోడ్డు పక్కన టెంట్లు వేసి మండుటెండలో పాదయాత్రగా శ్రీశైలం వెళ్తున్న భక్తులకు పుచ్చకాయలు, చల్లని రస్నా, మజ్జిగ, మందు గోళీలు, టార్చిలైట్లు, విభూధి, కుంకుమ అందజేశారు. మండు టెండలో ప్రయాణం చేస్తున్న వృద్ధులు, మహిళలు, యువకులు చల్లని మజ్జిగ, కలంగరి పండ్లను తిని సేదతీరారు. కార్యక్రమంలో భాస్కర్ రావు, ప్రమీల, నాగరాజు, శివరంజని, తన్మయి తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్‌కు పోటెత్తిన భక్తులు

అలంపూర్,మార్చి 31: దక్షిణకాశీ, ప్రముఖ శైవక్షేత్రమైన అలంపూర్‌లోని జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి శ్రీశైలం క్షేత్రానికి పాదయాత్రన వెళ్తున్న భక్తులతో ఆలయాలు రద్దీగా కనబడుతున్నాయి. అంతేకాకుండా ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు విశేష పూజలు చేశారు. భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయాల్లో భక్తులు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు దేవస్థానం వారు చలువ పందిళ్లు వేయించారు. భక్తులకు అన్న దానాలు చేశారు.

పాదయాత్రగా శ్రీశైలం తరలుతున్న మహారాష్ట్ర, కర్ణాటక భక్తులు

శాంతినగర్‌లో పాదయాత్రికులకుప ండ్లుఅం దజేస్తున్న దాతలు


గట్టులో భోజనం చేస్తూ సేదతీరుతున్న భక్తులు

రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ బ్రోచర్ విడుదల

బ్రోచర్‌నువిడు దలచేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, మార్చి 31: మే 1, 2 తేదీల్లో స్థానికంగా నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల బ్రోచర్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వనపర్తికి వస్తున్న క్రీడాకారులకు సరైన వసతులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మెఘారెడ్డిని అసోసియేషన్ సభ్యులు కోరారు. రాష్ట్రంలోని 33 జిల్లాలోని 1,200 మంది క్రీడాకారులు పాల్గొనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కరాటే శేఖర్, కార్యదర్శి శివకృష్ణయాదవ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎస్.కే కైరున్, ఎస్.కే షఫీ, మన్నెం తదితరులు ఉన్నారు.

ఆదిశిలా క్షేత్రంలో అదనపు కలెక్టర్ పూజలు

స్వామివారిని దర్శించుకుంటున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మల్దకల్, మార్చి 31: ఆదిశిలా క్షేత్రంలోని స్వయంభువు లక్ష్మీవేంకటేశ్వర స్వామిని ఆదివారం, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు రవిచారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. అంతకుముందు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానం

విద్యార్థులకుబెల్టు లు ప్రదానం చేస్తున్న దృశ్యం

వనపర్తి టౌన్, మార్చి 31: జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ భవనంలో ఆదివారం తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే బెల్టు పరీక్షలు నిర్వహించారు. కటాస్ విభాగంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రెడ్ బెల్ట్ , బ్లూ బెల్ట్, గ్రీన్ బెల్ట్‌లు అందజేశారు. మొత్తం 37మంది విద్యార్థులకు అందించామని అసోసియేషన్ నేతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు జి.స్వామి, కార్యదర్శి ప్రభాకర్‌గౌడ్, కోశాధికారి వెంకటేశ్, సీనియర్ విద్యార్థులు రంగం శేఖర్, దీక్షిత్, సాయి కృష్ణ, సాయి తదితరులు ఉన్నారు.

నిరుద్యోగ అభ్యర్థులకు మెటీరియల్ అందజేత

డీఎస్సీమె టీరియల్‌నుప ంపిణీచేస్తున్న నిర్వాహకులు

వనపర్తి టౌన్, మార్చి 31: డీఎస్సీకి సిద్ధమవుతున్న నిరుద్యోగ యువకులకు వనపర్తిలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో సాయమ్మ-బుచ్చన్న చారిటబుల్ ఆధ్వర్యంలో ఉచితంగా డీఎస్సీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఆదివారం ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ నగేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు హైకోర్టు సీనియర్ కౌన్సిల్ సభ్యులు వెంకట్రావు జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వాగ్దేవి కళాశాల డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రెండువేల మంది నిరుద్యోగులకు మెటీరియల్‌ను అందజేశామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు పాపయ్యనాయుడు, సిటిజన్ ఫోరం నాయకులు శ్రీనివాస్, బాలస్వామియాదవ్, చిన్నయ్య, వాగ్దేవి కళాశాల యజమాన్య సభ్యురాలు స్వప్న, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, ట్రస్ట్ చైర్మన్ పద్మా రాణి తదితరులు ఉన్నారు.

పేదలకు రంజాన్ తోఫా పంపిణీ

వడ్డేపల్లి, మార్చి 31: శాంతినగర్‌లో ఆదివారం ముస్లిం పేదకుటుంబాలకు రంజాన్ తోఫాను శాంతినగర్ సేవా సమితి ఆధ్వర్యంలో అందజేశారు. శాంతినగర్, వడ్డేపల్లి, పైపాడులో 20 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగకు అవసరమయ్యే రేషన్ సరుకులను దాతల సహకారంతో అందజేశామని సేవాసమితి సభ్యులు షేక్ అస్లాం షరీఫ్ తెలిపారు. 2022 సంవత్సరం నుంచి ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాలిబాషా, మాలిక్, రమేశ్, ఆటో ఖలీల్, చోటుమియ్యా పాల్గొన్నారు.

శాంతినగర్‌లో రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న సభ్యులు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా కోర్టు, వనపర్తి
O.S.NO.25 OF 2022
Between:
T. వనిత @ వెంకటేశ్వరమ్మ ..వాది
AND
అనంతయ్య (Died) అతడి వారసులు ... ప్రతివాదులు
To,
నోటీస్
శ్రీమతి సరోజమ్మ భర్త: కీ॥శే॥ అనంతయ్య, వృత్తి: గృహిణి, నివాసం: అమరచింత గ్రామం & మండలం, వనపర్తి జిల్లా గారికి తెలియజేయునది ఏమనగా!
పై కేసు నందు T. వనిత గారు తన తండ్రి నీ యొక్క భర్త మరియు ఇతరుల పై అత్మకూరు గ్రామంలో గల భూమి సర్వే నెంబర్లు 499 మరియు 500లో ఆమెకు వాటా కావాలని కోరినది, అందుకుగాను నిన్ను ప్రతివాది నెం.8 గా చేర్చినారు, దానికై నీకు చాలాసార్లు రిజిస్టర్ పోస్ట్ ద్వారా నోటీస్ పంపించిన ముట్టడం లేదు. కావున ఈ పత్రిక ముఖంగా నీకు తెలుపనైనది, పై కేసు తేది: 12-04-2024 రోజున నీ యొక్క హాజరు కొరకు ఉన్నది. కావున నీవు గాని నీ తరపున లాయర్ ద్వారా గాని హాజరు అయి నీ యొక్క అభ్యంతరాలు ఏమైనా ఉన్నచో తెలుపగలరు.
ఇట్లు
కోర్టు వారి అనుమతితో
K.రామచంద్ర రెడ్డి, న్యాయవాది,
H.No.43-61, KDR nagar,
వనపర్తి టౌన్ & జిల్లా, సెల్: 9347560506

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు కలిగి ఉండాలి

పాన్‌గల్, మార్చి 31: పదో తరగతి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని పాఠశాల హెచ్ఎం కాకం ఆంజనేయులు అన్నారు. ఆదివారం మండలంలోని తెల్లరాళ్ల పల్లిలోని లిటిల్‌స్టార్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 'ఆఫ్టర్ టెన్త్- వాట్ నెక్స్ట్' అంశంపై అవగాహన కల్పించారు. సామర్థ్యాలు, అభిరుచుల మేరకు కోర్సులను ఎంచుకోవాలని, ఎంపీసీ, బైపీసీ కోర్సులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మల్దకల్, మార్చి 31: మండలంలోని బిజ్వారం, మల్దకల్, బూడిదపాడు, మద్దెలబండ గ్రామాల్లో గల విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ ఏఈ దుర్గాప్రసాద్ తెలిపారు. 33/11 కేవీ ఫీడర్‌లోనూ, అలాగే సబ్‌స్టేషన్‌లలో కొంత మరమ్మతులు ఉంటాయన్నారు. దీని కారణంగా మధ్యాహ్నం 3గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులు సహకరించాలని ఓ ప్రకటనలో కోరారు.

అంతరాయానికి సహకరించాలి

గట్టు, మార్చి 31: అయిజ-గట్టు మధ్యలో ఉన్న 33కేవీ ఫీడర్‌లో మరమ్మతులు చేపట్టనున్నందున 1వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3గంటల నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఏడీఈ నీలి గోవిందు, ఏఈ చిన్నయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. గట్టు, ఆలూరు సబ్‌స్టేషన్‌ల పరిధిలోని వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జోగుళాంబను దర్శించుకున్న మీరా రామనాథన్

అలంపూర్, మార్చి 31: జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఆదివారం తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఇన్‌చార్జి ప్రెసిడెంట్ (హైకోర్టు న్యాయమూర్తి క్యాడర్)మీనా రామనాథన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఈవో పురేందర్‌కుమార్ అర్చకులతో కలిసి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పలికారు.

స్వాగతం పలుకుతున్న అర్చకులు

మద్యం పట్టివేత: కేసు నమోదు

ఉండవెల్లి మార్చి 31: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఘటన ఆదివారం చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం.. ఉండవెల్లిలోని అనసూయమ్మ కాలనీకి చెందిన వెంకటేశ్వర్‌గౌడ్ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నడనే సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా.. ఆరు బీరు సీసాలు, 29కాటర్ సీసాలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వెంకటేశ్వర్‌గౌడ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

సీవోఈలో సత్తా చాటినఅమ రచింతవిద్యార్థులు

ఆకాంక్ష

తస్లీమా

హారిక

అమరచింత, మార్చి 31: తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉచితంగా ఉన్నతవిద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన తెలంగాణ గురుకుల కళాశాల (సీవోఈ) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో అమరచింత జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నలుగురు, విజేత హైస్కూల్ విద్యార్థులు ఇద్దరు సత్తా చాటారు. హైదరాబాద్ గౌళిదొడ్డి కళాశాలలో సీట్లు సాధించారు. ఈనెల 5న ప్రభుత్వం ఆయా గురుకుల కళాశాలల్లో ప్రవేశాల కోసం సీవోఈ ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించింది. జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తస్లిమాబేగం, అస్రా ఫాతీమా ఎంపీసీలో సీట్లు సాధించంగా, ఆకాంక్ష, హరిక బైపీసీలో సీట్లు సాధించడం సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయుడు బలరాముడు తెలిపారు. అలాగే విజేత హైస్కూల్‌కు చెందిన నుజాహత్, శ్రీకాంత్ గౌళిదొడ్డి సీవోఈ కళాశాల బైపీసీలో సీట్లు సాధించడంతో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, డైరెక్టర్ మోహన్ వారిని అభినందించారు. పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.

పాల్కెపహాడ్ విద్యార్థికి బీవోపీ అవార్డు

గోపాల్‌పేట, మార్చి 31: మండలంలోని పాల్కెపహాడ్ గ్రామానికి చెందిన యువకుడు మిట్టకడప తిరుపతి 'ఎ క్రిటకల్ స్టడీ ది లా కమిషన్ అండ్ ఇట్స్ లీగల్ రిఫార్మ్స్ ఇన్ ఇండియా' అనే పేపర్ ప్రజెంటేషన్‌కుగానూ బెస్ట్ ఓరల్ ప్రెజెంటేషన్ అవార్డ్ అందుకున్నారు. బ్యాంకాక్‌లో ఈనెల 30న ప్రారంభమైన ఇంటర్నేషనల్ సైంటిఫిక్ రీసెర్చ్ కాన్ఫరెన్స్‌లో మొదటి రోజు తన ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం తెలంగాణ ట్రైబల్ వెల్‌ఫేర్ లా కాలేజ్ సంగారెడ్డి (టీటీడబ్ల్యూఆర్) లో తిరుపతి లా 4వ సంవత్సరం చదువుతున్నాడు. అవార్డు రావడంతో గ్రామస్తులు అతన్ని అభినందించారు.

బ్యాంకాక్‌లో అవార్డుఅం దుకుంటున్నతి రుపతి

బిందెలతో రోడ్డెక్కుతున్న మహిళలు

కేటీదొడ్డి, మార్చి 31: మండల కేంద్రంలో నీటి ఎద్దడి తీవ్రమైంది. తాగునీరు లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. నల్లాలు సరిగా రాక నల్లాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. నీళ్లు తెచ్చుకునేందుకే సగం సమయం అవుతుందని, ఇంట్లో పనులు చేసుకోలేకపోతున్నామని మహిళలు వాపోతున్నారు. తాగునీటి సమస్య తీర్చకపోతే రోడ్డెక్కుతామని హెచ్చరించారు. కేసీఆర్ పాలనలో ఇంటింటికీ నల్లా నీరు వచ్చేదని, ఇప్పుడు రావట్లేదని, పట్టించుకునేవారు లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కేటీదొడ్డిలోని నల్లా దగ్గర తాగునీటికో సంగుమి గూడినమ హిళలు

'సీఎం గారూ.. టెట్ ఫీజు తగ్గించండి'

గద్వాల అర్బన్, మార్చి 31: అయ్యా సీఎం గారూ.. టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ ఫీజులు పెంచడంతో బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం సంఘ నాయకులు జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్‌లో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకుడు పల్లయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టెట్ ఫీజు పేపర్‌కు రూ.200 ఉండగా, ప్రస్తుతం రూ.వెయ్యికి పెంచారని అన్నారు. ఈ స్థాయిలో పెంచడమంటే నిరుద్యోగులకు అన్యాయం చేసినట్టే అని అన్నారు. నిరుపేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాల్సిన ప్రభుత్వం, నిరంకుశ ధోరణితో వ్యవహరించడం తగదన్నారు. వెంటనే ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మహదేవ్, నరేశ్, నవీన్, శ్రావణ్, అవినాశ్, రమణ, డేవిడ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

గోవిందమ్మ(ఫైల్)

అయిజ, మార్చి 31: అయిజ పట్టణంలోని రాయిచూర్ రోడ్డులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందిన ఘటన చోటు చేసుకున్నది. కుటుంబీకుల కథనం ప్రకారం.. గట్టు మండలంలోని చిన్నోని పల్లికి చెందిన గోవిందమ్మ (65) మనవరాలి ప్రసవం నిమిత్తం అయిజలోని ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు. ఆమెను చూసేందుకు మనుమడు రాజు ద్విచక్రవాహనంపై చిన్నోనిపల్లి నుంచి అయిజకు బయలుదేరారు. అయిజ పట్టణానికి సమీపంలోని పెట్రోల్ పంపు వద్ద వాహనం అదుపుతప్పి కింద పడింది. దీంతో గోవిందమ్మ తలకు బలమైన గాయం కావడంతో కర్నూల్ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఆమెకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రైలు ఎక్కబోతే తెగిపడిన చేయి

ఆత్మకూర్, మార్చి 31: కదులుతున్న రైలును ఎక్కబోయిన ఓ వ్యక్తి కాలు జారిపడి ఎడమచేతిని పోగొట్టుకున్నాడు. ఈ ఘటన ఆదివారం మండలంలోని శ్రీరాం నగర్ రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకున్నది. అప్రమత్తమైన ప్రయాణికులు 108కు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి వెళ్లి ప్రథమ చికిత్స అందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలించారు. జోగుళాంబ గద్వాల జిల్లాకు చెందిన గోపాల్‌నాయుడు శ్రీరాంనగర్ రైల్వేస్టేషన్‌లో ఉదయం 10గంటలకు హైదరాబాద్ నుంచి డోన్ వెళ్తున్న లోకల్ రైలును కదులుతుండగా ఎక్కబోయి కాలు జారి కింద పడిపోగా, ఎడమ చేయి పూర్తిగా విరిగిందని అంబులెన్స్ పైలట్ తెలిపారు.

మిర్చి వాహనానికి తప్పిన ప్రమాదం

అయిజ, మార్చి 31: పట్టణంలోని కత్తిమాన్యం సమీపంలో మిర్చి వాహనం ప్రమాదం నుంచి బయటపడింది. ఆదివారం పట్టణానికి చెందిన రైతులు వీరేశ్, గోపి, సత్యారెడ్డి, గోపాల్ మిర్చి పంటను కర్ణాటకలో విక్రయించేందుకు బొలేరోలో తరలించేందుకు బయలుదేరారు. కత్తిమాన్యం చౌరస్తా సమీపంలో ఇంటి పునాది కోసం తవ్విన మట్టిలో వాహనం అదుపు తప్పి ఇరుక్కుపోయింది. దీంతో వాహనం పక్కకు ఒరిగిందని గ్రహించిన రైతులు అప్రమత్తమై వాహనానికి కర్రలు సపోర్టు పెట్టి ప్రమాదం నుంచి గట్టెక్కించారు. వాహనం కిందకు పడిపోయింటే మిర్చి రోడ్డు పాలయ్యేదని రైతులు ఆవేదన చెందారు. మిర్చి వాహనం ప్రమాదం నుంచి బయటపడడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

పెద్దతండాలో త్రైత సిద్ధాంత ప్రచారం

కొత్తకోట, మార్చి31: మండల పరిధిలోని విలియం కొండ, నాటవెల్లిపెద్ద తండా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మండల అధ్యక్షుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి సమక్షంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ప్రచారం నిర్వహించి గ్రంథాలు అందజేశారు. కార్యక్రమంలో మాసన్న, వేణుగోపాల్, బాలకృష్ణ, శివ, సిమ్మయ్య, శైలజ, జ్యోతి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్‌వే డుకలు

అయిజ, మార్చి 31: పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. పట్టణంలోని ఎంబీ బేతేలు చర్చి తోపాటు ఉత్తనూర్, ఉప్పల, మేడికొండ, పులికల్, కొత్తపల్లి, ఉప్పల క్యాంపు తదితర గ్రామాల్లోని చర్చిల్లో పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నట్లు పాస్టర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు, సంఘ పెద్దలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, మార్చి31: కొత్తకోటలోని ఈస్టర్ పండుగను ఆదివారం ఎంబీ చర్చి, ఎరుషలేముతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా చర్చీల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఫాస్టర్లు ఇమ్మానియేల్, సైమన్, నాగభూషణం, చంద్రశేఖర్, దయాకర్, చంద్రబాబు, విజయ్, సతీశ్‌రాజ్, మహేశ్, సంతోశ్ ,కర్ణ తదితరులు పాల్గొన్నారు.

ధరూరు మండలంలో..

ధరూరు, మార్చి 31: మండల కేంద్రంలోని ఎంబీ షాలేము చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు దేవన్న, ప్రభాకర్, సింహాద్రి, మోష, సత్యన్న, సతీశ్, నీరజ్, యాకోబు, ఇస్సాక్, యూత్ సభ్యులు హేబేల్, దినేశ్, అభిషేక్, ఇశ్రాయేలు, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

ధరూరు ఎంబీ చర్చిలో ఈస్టర్ వేడుకల్లో ఆరాధన చేస్తున్న క్రైస్తవులు

అయిజలో ప్రార్థనకుహా జరైన క్రైస్తవులు